www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక


AKSHITHA NATIONAL DAILY





## తెలంగాణ దిక్సూచి

శనివారం । 23 । మే । 2026

## పారదర్శకంగా ప్రగతి ఫలాలు

- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక
- 99 రోజుల కార్యక్రమంపై జిల్లా స్థాయి సమావేశం
- మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు నేరుగా, పారదర్శకంగా అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ముందు కెళ్లడమే జిల్లా యంత్రాంగం యొక్క ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. శుక్రవారం శామీర్‌పేట్ మండలంలోని మిగతా.. 2లో

## కాళేశ్వరంలో ఆధ్యాత్మిక శోభ

### భక్తుల పుణ్య స్నానాలు

**భూపాలపల్లి, అక్షిత ప్రతినిధి:** భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలకు శుక్రవారం సరస్వతి ఘాట్‌కు భక్తులు భారీగా తరలివచ్చి పుష్కర స్నానాలు ఆచరించారు. తెలంగాణలోని జిల్లాలతో పాటు చుట్టు పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర,ఛత్తీస్గఢ్ నుండి భక్తులు సరస్వతి అంత్య పుష్కరాల్లో పాల్గొన్నారు. పవిత్రమైన త్రివేణి సంగమంలో భక్తులు సైకత లింగాలను





తయారు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు దీపాలు వెలిగించి నది నీళ్లల్లో విడిచి పెట్టారు. ముఖ్యంగా చిన్నపిల్లలు యువతి, యువకులు నదిలో పుణ్యస్నానాలు ఆచరిస్తూ, కేరింతలు కొడుతూ ఆనందంగా గడిపారు. ఉదయం నుండి భక్తులు ఎక్కువ సంఖ్యలో మిగతా.. 2లో





## ప్రజల దరికి సంక్షేమ ఫలాలు

- ప్రజా సంక్షేమమే లక్ష్యం
- మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్:** ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ప్రజల భాగస్వామ్యం అవసరమని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా గురువారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని బైపాస్ వద్ద ఉన్న ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జిల్లాస్థాయి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం సమాజంలోని మిగతా.. 2లో

# దళారి వ్యవస్థకు చెక్

- అర్జీలను సత్వరమే పరిష్కరించాలి
- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- వనపర్తి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- వనపర్తి కలెక్టరేట్లో ఘనంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లాస్థాయి కార్యక్రమం



**వనపర్తి అక్షిత ప్రతినిధి:**

దళారీ వ్యవస్థ అనేది సమూలంగా లేకుండా చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజల అర్జీలపై నిర్లక్ష్యం వద్దని, వేగంగా పరిష్కరించాలని అదే ప్రజాపాలన ముఖ్య ఉద్దేశ్యం అని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరం నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితోపాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, అదనపు ఎస్పీ రాజేష్ మీనా ఉన్నారు. కార్యక్రమానికి ముందుగా తెలంగాణ గీతాన్ని ఆలపించి, సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని చదివి వినిపించారు. అనంతరం వనపర్తి నియోజకవర్గంలో ప్రజా ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను లబ్ధి పొందుతున్న వారి వివరాలను తెలియజేసారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలకు తోడుగా అదనంగా మరిన్ని పథకాలను ప్రజలకు అందిస్తుందని తెలిపారు. విద్యా వైద్యంపై ప్రధాన దృష్టి సారించి, వీటికి ప్రధానంగా నిధులు కేటాయించే విధంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. ప్రజల అర్జీలను, దరఖాస్తులను వేగంగా పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని సూచించారు. దళారీ వ్యవస్థ అనేది సమూలంగా లేకుండా చేయాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజల అర్జీలపై నిర్లక్ష్యం వద్దని, వాటిని వేగంగా పరిష్కరించాలని తెలిపారు. మిగతా.. 2లో





## ఇందిరమ్మ ఇళ్లలో ఖమ్మం జిల్లా టాప్

- ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే జిల్లా అభివృద్ధి
- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం స్థానిక భక్త రామదాసు కళా క్షేత్రంలో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో మిగతా.. 2లో

# ఇందిరమ్మ ఇళ్లలో ఖమ్మం జిల్లా టాప్

మొదటి పేజీ తరువాయి..

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు లక్ష్యాలను ప్రజలకు వివరించేందుకు 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభ సమయంలో లబ్ధిదారులు ఇంటి నిర్మాణంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం ఇందిరా మహిళా శక్తి క్రింద బ్యాంకు రుణాలు కల్పన వంటి చర్యలతో పనులు వేగవంతమయ్యాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలోనే అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఖమ్మం జిల్లాలో పూర్తయ్యాయని వెల్లడించారు. ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాలో యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు అధికారులు సమిష్టిగా పనిచేస్తే జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఇటీవల ఎన్నికైన సర్పంచులు మున్సిపల్ వార్డు సభ్యులు ప్రజలకు మరింత చేరువై సేవలు అందించాలని సూచించారు.ఖమ్మం జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రతి ప్రజాప్రతినిధి వేసవి కాలంలో ఎక్కువ సంఖ్యలో చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విస్తృత స్థాయిలో మొక్కలు నాటాలని, పారిశుధ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య చర్యలతో సీజనల్ వ్యాధులను తగ్గించవచ్చని పేర్కొన్నారు.మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్ వరకు విస్తరించనున్నట్లు పాఠశాల విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించ నున్నట్లు చెప్పారు. వికలాంగ విద్యార్థులకు బ్యాటరీ ఆధారిత వాహనాల పంపిణీ కార్యక్రమాన్ని కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అంతకు ముందుకు ఖమ్మం జిల్లా స్థాయి శాఖల అధికారులు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజలు లబ్ధిపొందు తున్న వివరాలను వెల్లడించారు. రాబోయే ప్రభుత్వ పథకాలను ప్రజలకు కలెక్టర్ సంపూర్ణంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ చైర్‌పర్సన్‌లు గ్రామ సర్పంచ్‌లు జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో ఆధ్యాత్మిక శోభ

మొదటిపేజీ తరువాయి..

రావడంతో పుష్కర ఘాట్ల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. సరస్వతి అంత్యపుష్కరాల్లో పాల్గొని పవిత్ర నదిలో పుణ్య స్నానాలు చేయడం ఆనందంగా ఉందని కాళేశ్వరంకు వచ్చిన భక్తులు తెలియజేశారు..

## పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత : కలెక్టర్ రాహుల్ శర్మ

సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. పుష్కరాలకు విచ్చేసే భక్తులు వినియోగించిన వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన డస్ట్‌బిన్స్‌లో వేయాలని ఆయన సూచించారు. పుష్కర ఘాట్లు, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. పరిశుభ్రతను కాపాడడంలో భక్తులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్లాస్టిక్ బిన్, పరిసరాలను శుభ్రం చేసే ఇమేజెస్ వాడుకోగలరు...

# దళారి వ్యవస్థకు చెక్

మొదటిపేజీ తరువాయి..

ఎటువంటి సమస్య లేకుండా భూభారతికి సంబంధించి రైతుల నుంచి వచ్చే అర్జీలను శరవేగంగా పరిష్కరించాలని సూచించారు. ఇక ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులు పరిమితులకు లోబడి ఇండ్లను నిర్మించుకోవాలని, పరిమితికి మించి ఇండ్ల నిర్మాణం చేసుకోవడం ద్వారా తిరిగి అప్పులపాలయ్యే అవకాశం ఉంటుందని ఆ దిశగా అధికారులు పర్యవేక్షణ సాగించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలపై ప్రతి వ్యక్తికి సరైన సమాచారం అందాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో 65 ఏళ్లలో కేవలం రాష్ట్ర అప్పు రూ. 65 వేల కోట్లు ఉంటే, గత ప్రభుత్వం పది ఏళ్లలో 8 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వాటిని నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. యువత పక్కదారి పట్టకుండా, డ్రగ్స్ వైపు మళ్లకుండా క్రీడల వైపు ప్రోత్సహించాలని సూచించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర ఏళ్లలో ప్రజలకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేసిందని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను చేరువ చేయడంలో బాగా పనిచేస్తున్న అధికారులకు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. పాలమూరు బిడ్డ రేవంత్ రెడ్డి సీఎంగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటి సంతకం మహిళా శక్తి పథకంపై చేశారని తెలిపారు. ?

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయం ఛైర్మెన్ గోవర్ధన్ సాగర్, వనపర్తి మున్సిపాలిటీ ఛైర్పర్సన్ మాధవి, పెబ్బేరు మునిసిపల్ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కొత్తకోట మునిసిపల్ ఛైర్పర్సన్ అరుణ, ఆత్మకూరు మునిసిపల్ ఛైర్పర్సన్ నాగమణి, అమరచింత మునిసిపల్ ఛైర్పర్సన్ సువర్ణ, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ శ్రీనివాస్ గౌడ్, ఆర్డివో సుబ్రహ్మణ్యం, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ప్రగతి ఫలాలు

మొదటిపేజీ తరువాయి..



అంతాయిపల్లిలో గల ఎస్ ఎన్ ఆర్ వేద్ కన్వేన్షన్ హాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి కార్యక్రమాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో మహిళలకు పెద్ద పీట వేస్తుందన్నారు.బి మహిళల సాధికారత, ఆర్థికాభివృద్ధే ముఖ్య ఉద్దేశ్యంగా ప్రభుత్వం ఆలోచన విధానంతో పథకాలు రూపొందించి అమలు పరుస్తుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు సాధిస్తున్న విజయాలను వివరించారు. కుటీర పరిశ్రమలుగా మొదలై హైదరాబాద్ శిల్పారామంలో స్టాల్స్ ఏర్పాటు చేసుకుని లాభాలు ఆర్జించే స్థాయికి ఎదిగారని అన్నారు. పేదరికం, నిరుద్యోగం వంటి అవరోధాలను అధిగమిస్తూ అన్నిరంగాల్లో మహిళలు ఉన్నతంగా ఎదగడానికి ప్రభుత్వం చేయూతనందిస్తుందన్నారు. ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి నిర్వహించడం, గానుగ నూనె తయారీ, సబ్బులు తయారీ, చిరుధాన్యాలు, పండ్ల, కూరగాయల సాగు, అనేక రకాలైన చేతి వృత్తుల్లో మహిళలు రాణించడంపట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.

మరోవైపు రైతు భరోసా, రైతు రుణ మాఫీ, ధాన్యం కొనుగోలు వరకు రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. రేషన్ కార్డుల పంపిణీ, ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ మొదటి విడత పూర్తి చేసుకుని, రెండవ విడత వైపు అడుగులేస్తోందన్నారు. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. రైతు భరోసా ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, గృహజ్యోతి, సన్నరకం వరి బోనస్, చేయూత పెన్షన్లు, కల్యాణ లక్ష్మి / షాదీ ముబారక్, మహిళా శక్తి - బ్యాంక్ లింకేజ్, వడ్డీలేని రుణాలు,కొత్త రేషన్ కార్డులు వంటి ప్రస్తుతం పథకాలే కాకుండా రాబోయే రోజులలో అల్పాహార పథకం (రాగి జావ/పాలు), కుటుంబ జీవిత బీమా, ఇంటర్మీడియట్ వరకు మధ్యాహ్న భోజనం, వికలాంగ విద్యార్థులకు వాహనాలు, పంటల మార్పిడి, సేంద్రీయ వ్యవసాయం వంటి పథకాల ద్వారా అర్హులకు లబ్ధి చేకూర్చుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించారు.

అనంతరం వివిధ శాఖలచ అధికారులు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో చేపట్టిన కార్యక్రమాల గురించి వివరింగా తెలియజేసారు. మహిళా శిశు సంక్షేమ శాఖ తరపున ఒక్కొక్కరికి 75 వేల రూపాయల చొప్పున ఎకనామిక్ రిహాబిలిటేషన్ స్కీమ్ కింద 24 లక్షల 75 వేల చెక్కును ట్రాన్స్ జెండర్స్ కు అందజేసారు. ముందుగా గృహా నిర్మాణ సంస్థ, సివిల్ సప్లై, జిల్లా గ్రామీనాభివృద్ధి శాఖ, ఉద్యాన, మెడికల్, ఆర్టీసీ, స్వయం సహాక బృందాల వారు ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, అడిషనల్ కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ చంద్రావతి, ఆర్డిఓలు రాజేష్ కుమార్, శ్యాంప్రకాష్, మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఆర్టిఏ నెంబర్ జైపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి, ముడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాము రవి, ఎల్లంపేట్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దరికి సంక్షేమ ఫలాలు

మొదటి పేజీ తరువాయి..

అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, ముఖ్యంగా రైతులకు రైతు బీమా, రైతు భరోసా అలాగే 6 గ్యారంటీల వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నది చెప్పారు. అయినప్పటికీ వివిధ రంగాలలో ఇంకా నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతులు పంటల మార్పిడికి వెళ్లాలని, దేశ,కాల, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటలపై అవగాహన కల్పించుకోవాలన్నారు. రోజురోజుకు తగ్గిపోతున్న పశు సంపదను పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమస్యలు ఉత్పన్నం అయ్యేందుకు మనమే కారణం కావద్దని, సమస్యల పరిష్కారంపై లోతుగా ఆలోచించాలన్నారు. విద్య, సాగునీరు ,వైద్య రంగంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలతో పాటు, మోడల్ పాఠశాలలు ఏర్పాటు, విద్యార్థులకు యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నదని, అంతేకాక రానున్న విద్యా సంవత్సరం నుండి అల్పాహారం కూడా అందించనుందని తెలిపారు. ప్రతి



జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేసినప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నదని ,ఈ విషయంపై దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. గ్రామాలలో పారిశుధ్యం కోసం ట్రాక్టర్లు ఏర్పాటు చేశామని, తడి చెత్త, పొడి చెత్త నిర్వహణ చేయడం జరిగిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తున్నామని, జూన్ 2 నాటికి జిల్లాలో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తున్నప్పటికి ఇంకా పలు కార్యక్రమాలు. చేయాల్సి ఉందని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన తెలిపారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక ద్వారా అనేక కార్యక్రమాలను ప్రజల దగ్గరికి తీసుకు వెళ్ళినట్టు చెప్పారు.



నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక ప్రజల కార్యక్రమాలతో అంకితమైన కార్యక్రమం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను, త్వరలో అమలు చేయనున్న కొత్త పథకం కుటుంబ జీవిత బీమా పథకాన్ని వివరించారు.

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో అధికారుల పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నప్పటికీ ఇంకా సమస్యలు ఉన్నాయని, వాటిపై కూడా దృష్టి సారించి పరిష్కరించాలన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ మార్చి 6న ప్రారంభమైన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలను, సాధించిన విజయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ కార్యక్రమంతో పాటు, అలైవ్ ,అరైవ్, రోడ్డు భద్రతపై తీసుకున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అంటరానితనానికి వ్యతిరేకంగా భాగ్యరెడ్డి వర్మ పోరాటం...

**గద్వాల, అక్షిత న్యూస్:** అంటరానితనం, వివక్షకు వ్యతిరేకంగా భాగ్యరెడ్డి వర్మ పోరాటం చేశారని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మధుమోహన్ అన్నారు శుక్రవారం దళిత వైతాళికుడిగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ 138వ జయంతిని పురస్కరిం చుకొని గద్వాల జిల్లా కలెక్టరేట్ వద్ద ఆయన చిత్రపటానికి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వ ర్యంలో అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావుతో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన మధుమోహన్ మాట్లాడుతూ మహనీయుల జీవితం నుంచి స్ఫూర్తి పొంద డానికి, వారు సమాజానికి చేసిన సేవలను గుర్తు చేసుకోవడానికి ప్రభుత్వం ఏటా భాగ్యరెడ్డి వర్మ లాంటి గొప్ప వారి జయంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం జరుగుతుం దన్నారు. భాగ్యరెడ్డి వర్మ హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి వారి అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు. మనదేశంలో కులవివక్షను ఎదుర్కొని గొప్ప స్థాయికి చేరుకున్న మహనీ యులు ఎందరో ఉన్నారని, వారిలో భాగ్యరెడ్డి వర్మ ఒకరని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా, సర్వే ఏడి నూకరాజు, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలుకు సమన్వయంతో కృషి చేయాలి

### క్యాతన్‌పల్లి చైర్‌పర్సన్ డా.గోడిసెల సంధ్యారాణి

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్, అదనపు కలెక్టర్ చంద్రయ్య, డిప్యూటీ మేయర్, బెల్లంపల్లి చైర్‌పర్సన్, చెన్నూర్ చైర్‌పర్సన్ క్యాతన్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణి పాల్గొన్నారు. సమావేశంలో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల




అమలు, గ్రామాలు పట్టణాల్లో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి పథకం, గృహ జ్యోతి, చేయూత, మహిళా సంక్షేమ పథకాలు, రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు, స్వయం ఉపాధి పథకాలు, పెళ్లి కానుక, పింఛన్లు, ఉచిత బియ్యం, విద్యా సహాయం తదితర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణి మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించేందుకు మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పట్టణ అభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్యాతన్‌పల్లి వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత, కౌన్సిలర్లు మద్దెల శంకర్, జంజూపల్లి శశికుమార్, వేనంక శ్రీనివాస్, కృపానందం, బబ్బర స్వర్ణలత, గుర్రం శ్రీనివాస్, రంగా లక్ష్మి, పల్లా శ్రీదేవి, ధమాంక శిరీష, మంతెన మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పిల్లలకు విద్య, వైద్యం ఉచితంగా అందించాలి

### వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:**

సంపదను సృష్టిస్తూ దేశానికి అన్నం పెడుతున్న వ్యవసాయ కార్మికులకు కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వం విద్యా, వైద్యం ఉచితంగా అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు.

శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ ఇంద్రపల్లి మారయ్య అధ్యక్షతన మండల కేంద్రంలో జరిగింది. మహాసభలో ముఖ్య అతిథి ఐలయ్య మాట్లాడుతూ రెక్కల కష్టం చేసి సంపదను సృష్టిస్తున్న వ్యవసాయ కార్మికుల జీవనం దుర్భరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కార్మికులకు తినటానికి తిండి, ఉండటానికి ఇల్లు, కట్టుకోవటానికి బట్ట కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి సమగ్ర కేంద్ర శాసన చట్టం చేయాలని

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12వేల రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద ఇస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చి 23 నెలలు అవుతున్న ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయలేదని ఆరోపించారు.

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాల్సిన ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే ఇండ్లు మంజూరు చేయటం సిగ్గుచేటు వ్యవసాయ కార్మికులకు ఉచితంగా విద్య, వైద్యం అందించాలన్నారు.

వ్యవసాయ కార్మికులు సంపాదించే సంపాదనలో 90 శాతం విద్య, వైద్యానికి ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సౌకర్యాలు మెరుగుపడలేదని

50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులకు నెలకు 7500 పింఛన్ మంజూరు చేయాలని వ్యవసాయ రంగంలో యాంత్రికరణ వచ్చిన వ్యవసాయతర కార్మికుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నందున వారికి ఉపాధి కల్పించాలన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రోజురోజుకు చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ లకు పెండింగ్ ఉన్న వేతనాలు విడుదల చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సిబ్బంది వ్యవసాయ కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. భరోసా క్రింద ఇస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చి 23 నెలలు అవుతున్న ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయలేదని ఆరోపించారు.

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాల్సిన ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే ఇండ్లు మంజూరు చేయటం సిగ్గుచేటు వ్యవసాయ కార్మికులకు ఉచితంగా విద్య, వైద్యం అందించాలన్నారు. వ్యవసాయ కార్మికులు సంపాదించే సంపాదనలో 90 శాతం విద్య, వైద్యానికి ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సౌకర్యాలు మెరుగుపడలేదని

50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులకు నెలకు




7500 పింఛన్ మంజూరు చేయాలని వ్యవసాయ రంగంలో యాంత్రికరణ వచ్చిన వ్యవసాయతర కార్మికుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నందున వారికి ఉపాధి కల్పించాలన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రోజురోజుకు చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ లకు పెండింగ్ ఉన్న వేతనాలు విడుదల చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సిబ్బంది వ్యవసాయ కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అధిక ధరలను నియంత్రించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అసైన్మెంట్ భూములను సాగు చేసుకుంటున్న పేదలకు ఇండ్ల స్థలాలకు పట్టా హక్కులు కల్పించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు.

అనేక పోరాటాలతో సాధించుకున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి బిబిజి రాంజీ పేరుతో నూతన బిల్లు తీసుకురావడం మూలంగా కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కూలీలను రెండు పూటలా ఫోటో తీయాలని విధానానికి స్వస్తి పలకాలన్నారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలైన త్రాగునీరు, మెడికల్ కిట్టు, టెంటు, వంటి పనిముట్లు ఇవ్వాలన్నారు. ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలన్నారు.

మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చినవెంకులు, సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరపల్లి వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు రెమిడాల పరశురాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పెంటమల్ల సుకన్య, మండల కార్యదర్శి రెమిడాల బిక్షం, మండల నాయకులు గంగపురం లింగమ్మ, పుట్టల పూజిత, వలమల్ల పరమేష్, పళ్ళ చందన, పోలేబోయినా యాదగిరి, ఉగ్గుడి సైదులు, బంటు మల్లయ్య, ఎలగబోయిన నాగయ్య, పుట్టల సైదులు, బూరుగులక్ష్మి, రేఖ శ్రవణ్, కోడిరెక్క నిర్మల పాల్గొన్నారు.

మండల అధ్యక్షురాలుగా పెంటమళ్ళ సుకన్య, ఉపాధ్యక్షులుగా ఇంద్రవెల్లి మారయ్య, గంగరపు లింగమ్మ. కార్యదర్శిగా రెమిడాల బిక్షం సహాయ కార్యదర్శులుగా పుట్టల పూజిత, వల్లామల్ల పరమేశ్, 15మందితో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**భూపాలపల్లి, అక్షిత ప్రతినిధి:** ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులకు సూచించారు. శుక్రవారం కాలేశ్వరంలో మెగా విశ్రాంతి భవనంలో ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ తో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతులు తమ ధాన్యాన్ని సులభంగా విక్రయించుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి తక్షణ చెల్లింపులు జరిగేలా ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తగిన సదుపాయాలు కల్పించి పారదర్శకంగా వ్యవహరించాలని, ఆర్డీవో పర్యవేక్షణలో కొనుగోళ్లు జరగాలని సూచించారు.

జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి అన్ని శాఖలు



సమన్వయంతో పనిచేసి కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా అమలు చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, కాటారం ఆర్డీఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు..




# ఐక్యతతోనే బహుజనులకు రాజ్యాధికారం

**బీసీల సహకారంతో మాదిగలకు రాజ్యాధికారం**

**ప్రతి నియోజకవర్గంలో 50 వేల మాదిగ ఓటర్లు**

**ప్రజా ప్రభుత్వంలో మాలలకే సీట్లు, పదవులు**

**మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:** ఐక్యతతోనే బహుజనులకు రాజ్యాధికారం దక్కుతుందని మాజీ మంత్రి,సీనియర్ నాయకులు మోత్కుపల్లి నరసింహులు అన్నారు. జిల్లా కేంద్రంలో జే ఫంక్షన్ హాల్లో మాదిగల ఓట్లు మాదిగలకే అనే నినాదంతో మాదిగ మహాశక్తి నాయకులు సగరపు ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడుస్తున్నా కానీ మాదిగల బతుకులు మారడం లేదని రాష్ట్రంలో 70 లక్షల మంది మాదిగలు ఉంటే అగ్రకులాలైన రెడ్లు, కమ్మలు, వెలమలు, అధికారాన్ని చలాయిస్తూ మాదిగలను,బహుజన కులాలను పావులుగాను,ఓట్లు వేసే యంత్రాలుగా వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మాదిగల ఓట్లు మాదిగలకే వేసుకుంటే మన సత్తా ఏందో తెలుస్తదని ఓటుకి ఎంత బలం ఉందో అగ్రకులాలకు వణుకు పుడుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో 50 వేలకు మంది పైగా మాదిగలు ఉన్నారని,మన ఓట్లు మనమే వేసుకుంటే బీసీల సహకారంతో మాదిగలు రాజ్యాధికారాన్ని ఏర్పాటు చేయవచ్చని చెప్పారు. మాదిగల మహాశక్తి జండా ఎగరాలని రిజర్వేషన్లు ఉన్న ఫలాలు అందటంలో పాలకులు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారని దుయ్యబట్టారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మాల కుటుంబాలకే, సీట్లు మంత్రి పదవులు దక్కాయని ఆక్షేపించారు.ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్, ప్రొఫెసర్ కనకయ్య,దుర్గయ్య గౌడ్, బండారు సుధాకర్,కేవీ,మాచర్ల సైదులు,డేవిడ్,మస్తాన్, దయానందశీ, జయశంకర్, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూసారాన్ని పెంచేందుకు లోతుగా దుక్కి దున్నాలి




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:** భూసారాన్ని పెంచేందుకు రైతులు వేసవిలో లోతుగా దుక్కి చేయాలని మిర్యాలగూడ ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్, ఎంఎఓ ఎం.ఝష్యేంద్రమణి అన్నారు. శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ ఈ మేరకు ప్రభుత్వ కార్యాలయాల వద్ద పోస్టర్స్ అంటించి, రైతులకు క్షేత్ర స్థాయి ఉద్యోగులు అవగాహనా కల్పిస్తున్నామని ఆమె తెలిపారు. దుక్కి చేయడం వల్ల నేలల్లో పురుగుల గుడ్లు నశిస్తాయని, కలుపు మొక్కలు తగ్గుతాయని, నేల గాలి ప్రసరణ మెరుగు పడుతుందని, నేలలో హానికర శిలింధ్రాలు తగ్గుతాయని, నేల సారవంతం మెరుగవుతుందని, ఎరువుల వినియోగం తగ్గుతుందని, నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని, ఖరీఫ్ సీజన్ దిగుబడి పెరుగుతుందన్నారు.

# పోక్సో కేసులో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అత్యుత్సాహం

**విచారణను ప్రభావితం చేసేలా మాట్లాడడం సరికాదు.**

**మేధావిగానే ఉండండి, బానిస గా మారొద్దు**

**బీజేపీ మాజీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి**



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** బిఆర్ఎస్ పార్టీలో ఉనికి కోసం ఆ పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అతిగా ప్రవర్తిస్తున్నారని, ప్రధానంగా పోక్సో కేసు విషయంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అతి ఉత్సాహం మితిమీరిపోయిందని, ఆయన చేస్తున్న వాదనలు, స్టేట్మెంట్స్ విచారణను ప్రభావితం చేసేలా ఉన్నాయని, ఇకనైనా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అనవసర వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ మాజీ అధ్యక్షులు, న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారి అన్నారు.బండి భగీరథ్ పై పోక్సో కేసు నమోదైన సందర్భంగా భాధితుల కంటే ఎక్కువగా స్పందిస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యవహార శైలి పై శుక్రవారం రోజున సుగుర్తి జగదీశ్వర చారి స్పందించి మాట్లాడారు. ఆర్.ఎస్ ప్రవీణ్ నిజంగా భాధితుల కోసం కాకుండా కేవలం తన రాజకీయ మైలేజీ కోసమే మాట్లాడుతున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. తెలంగాణ లో ఎంతో మంది మైనర్ బాలికలు, మహిళలు అత్యాచారానికి గురైనప్పుడు ఏ మాత్రం స్పందించని ప్రవీణ్ ఇంతలా స్పందించడంలో కారణమేందని ప్రశ్నించారు.భగీరథ్ పై నమోదైన కేసు విషయంలో వాస్తవాలు వెళ్లడయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించిందని తెలినప్పటికీ,ఇష్టమొచ్చిన రీతిలో మాట్లాడటం సమంజసం కాదన్నారు. కోర్టులో ఉన్నటువంటి అంశాన్ని మీడియా ముందు మాట్లాడటమనేది సబ్ జ్యూడిస్ మ్యాటర్ అవుతుందని తెలిసి కూడా ఇలా ప్రవర్తించడం రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధం కాదా అని ప్రశ్నించారు.భాధితులకు సంబందించిన ఆదారాలేమైనా ఉంటే సిట్ కు అప్పగించాలి కానీ ప్రతీరోజొక మీడియా సమావేశం నిర్వహించి, గోప్యంగా జరుగుతున్న విచారణను ప్రభావితం చేసేలా మాట్లాడటం కరెక్ట్ కాదని ప్రవీణ్ కు సూచించారు. వాస్తవాలను వెలికితీసే పోలీస్ వ్యవస్థ న్యాయవ్యవస్థ ఉన్నప్పటికీ, సోషల్ మీడియా ద్వారా, ప్రెస్ మీట్ ల ద్వారా అవాస్తవాలను ప్రచారం చేయడం కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయ నాయకులైన బండి సంజయ్‌పై కక్ష సాధింపు చర్యేనని పేర్కొన్నారు. పోక్సో వంటి సున్నితమైన చట్టాన్ని రాజకీయ లాభాల కోసం వాడుకోవడమనే బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆలోచనలను న్యాయ వ్యవస్థ గమనిస్తుం దన్నారు. కొడుకు తప్పు చేసినట్లుగా చూపించే కేసులో తండ్రిని ముద్దాయిగా చూపాలనుకోవడమనేది వ్యక్తిగత నేర భాధ్యత అనే రాజ్యాంగ సూత్రానికి విరుద్దమన్నారు.విచారణ పూర్తి కాకముందే రాజకీయ తీర్పులివ్వడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు.బహుజన రాజ్యాధికారమే లక్ష్యమని రాజకీయాల్లో ప్రవేశించి, దేవుళ్లను పూజించవద్దని, అగ్రవర్ణాలతో అంటకాగరాదని తప్పుడు ప్రచారాలు చేసి బడుగు బలహీన వర్గాలకు చెందిన దళితులను, బహుజనులను విడదీసే ప్రయత్నం చేసిన చరిత్ర ప్రవీణ్ కుమార్ దని విమర్శించారు. గతంలో బీఎస్పి లో ఉన్నప్పుడు కేసీఆర్ ను, కేటీఆర్ ను తిట్టి మళ్ళీ అదే పార్టీ లో బానిస బతుకుతున్న ప్రవీణ్ కు విశ్వసనీయత లేదన్నారు.భగీరథ్ కేసులో ప్రవీణ్ కుమార్ అత్యుత్సాహన్ని తగ్గించుకొని రాష్ట్రం లో జరుగుతున్న ఎన్నో అన్యాయాలపై స్పందించి భాదితులకు న్యాయం చేసే మేధావి గా ఉండాలే తప్ప,బీఆర్ఎస్ పార్టీ కి బానిసగా మారొద్దని హితవు పలికారు.



# ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై నిరాధార ఆరోపణలు మానుకోవాలి

**హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**

**కాజీపేట్, అక్షిత న్యూస్:** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రావు రెడ్డి పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యతాయుతంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పై అవాక్కులు, నిరాధార ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ సహించబోదని స్పష్టం చేశారు. అడ్డిమారి దెబ్బలో గెలిచిన నాయకుడు నాయిని కాదని, ప్రజల ఆశీస్సులతో గెలిచి అభివృద్ధి కోసం పనిచేస్తున్న నాయకుడని పేర్కొన్నారు. ఆలయ వ్యవహారాలకు సంబంధం లేని ఎమ్మెల్యేను ఉద్దేశపూర్వకంగా లాగడం రాజకీయ కుట్రలో భాగమని విమర్శించారు. విగ్రహాల పేరుతో రాజకీయ పబ్బం గడపాలని కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

నిజంగా పురాతన విగ్రహాలు బయటపడితే దేవాదాయ, పురావస్తు శాఖ అధికారులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే కృషి చేస్తుంటే, కొందరు రెడీమేడ్ విగ్రహాలను తీసుకొచ్చి రాజకీయ నాటకాలకు తెరలేపుతున్నారని మండిపడ్డారు.

రాజస్థాన్‌లో విగ్రహాలు తయారు చేయించి, వాటికి సంబంధించి సొంత పార్టీ నేతలే డబ్బులు పంపిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు.ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ పార్టీని, నాయిని రాజేందర్ రెడ్డి దెబ్బతీయాలని చేసే ప్రయత్నాలు ఫలించవని హెచ్చరించారు

# గొప్ప సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ

**ఘనంగా జయంతి వేడుకలు**

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** దళితుల అభ్యున్నతికి విశేషంగా కృషిన గొప్ప సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కొనియాడారు. ఎం.భాగ్యరెడ్డి వర్మ 138వ జయంతి వేడుకలను శుక్రవారం కరీంనగర్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ మాతాశిశు సంరక్షణ కేంద్రం వద్దగల భాగ్యరెడ్డి వర్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, వివిధ ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి, దళిత మహిళల విద్యకు, ప్రగతికి భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని



కొనియాడారు. భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారి కంగా నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు. మహనీయులను గౌరవించుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో సమాజ హితం కోసం ముందుకు సాగేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయన్నారు. భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లాలో అత్యుత్తమ మార్కులు
# సాధించిన శ్రీ వాణి హై స్కూల్

**విద్యార్థులను సత్కరించి,సర్టిఫికెట్ బహుమతి ప్రధానోత్సవంతో అభినందించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని**

వనపర్తి: వనపర్తి జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయంలో విద్యా వారోత్సవాలు 2026,విద్యా విజయోత్సవ కార్యక్రమంలో SSC 2026 ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన జిల్లా, మండల టాపర్ లను



సత్కరిస్తూ, అభినందించిన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాధికారి.ఈ సందర్భంగా శ్రీ వాణి హై స్కూల్ ఆత్మకూరు విద్యార్థులు సి.దీప్తి (579/600),..ఎస్.కె.బోజుడు (575/600) విద్యార్థులను జిల్లాలో అత్యుత్తమ మార్కులు సాధించినందుకుగాను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గారు,జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని గారు విద్యార్థులను సత్కరించి, సర్టిఫికెట్ బహుమతి ప్రధానోత్సవంతో అభినందించారు. కార్యక్రమంలో నరేంద్ర కుమార్ (డిఐఈఓ),మదిలేటి (డిసిఇబి),గణేష్ కుమార్ (ఎసిఇజి) పాల్గొన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన శ్రీ వాణి హై స్కూల్ విద్యార్థులను,వారికి సహకరించిన పాఠశాల అడ్వైజర్ టి.జే విశ్వేశ్వర్, ప్రిన్సిపల్ లత మరియు గంగాధర్ గారిని,ఉపాధ్యాయులను మరియు విద్యార్థుల తల్లిదండ్రులను ఈ సందర్భంగా అభినందించారు వారందరికీ అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

# విధుల పట్ల మున్సిపాలిటీ సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదు...

**కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్**

**మున్సిపాలిటీ సిబ్బంది హాజరు పట్టిక పరిశీలన...**

కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి: విధుల పట్ల మున్సిపాలిటీ సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదని కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాల యం లోని వివిధ ఛాంబర్లను చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, 22వ వార్డు కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఎంత మంది రెగ్యులర్,ఔట్ సోర్సింగ్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు వారి హాజరు శాతం పట్టికను



పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.

అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది ఎల్లప్పుడూ అందు బాటులో ఉండాలని సూచించారు. మున్సిపాలిటీ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించి ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ వెంట మున్సిపాలిటీ కార్యాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.





# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు

**దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి**

మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు చేరేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే "ప్రజల వద్దకే పాలన" అనే లక్ష్యంతో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించామని



తెలిపారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ద్వారా ఒక మహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాలు, పట్టణాల్లో ప్రజలను నేరుగా కలుసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించి, అర్హులైన వారికి పారదర్శకంగా ఫలాలు అందిస్తున్నారని చెప్పారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల వల్ల ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం, విశ్వాసం పెరిగిందని అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం వల్ల ప్రతి కుటుంబానికి నెలకు సుమారు రూ.1,136 ఆదా అవుతోందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా ద్వారా రుణమాఫీ, రైతు బీమా కింద రైతు మరణిస్తే కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతంగా అమలవుతోందని, ప్రతి గ్రామంలో కనీసం 10 నుంచి 15 మంది పేదలు ఇళ్లు నిర్మించుకుంటున్నారని చెప్పారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.5 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు.

జిల్లాలో రేషన్ కార్డులు లేని వారికి 1,06,000 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి, 96,000 క్వింటాళ్ల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి మండలం, నియోజకవర్గ స్థాయిలో 50, 100 పడకల ఆసుపత్రులను నిర్మిస్తున్నామని వెల్లడించారు.

విద్యా రంగంలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన, సైన్స్ ల్యాబ్‌లు, కంప్యూటర్ క్లాసులు, డిజిటల్ బోర్డులు, ఆన్‌లైన్ తరగతులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలల్లో వేలాది రూపాయలు ఖర్చు చేయకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ స్థాయి వరకు మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం అల్పాహారం అందించే పథకాన్ని కూడా ప్రభుత్వం జూన్ 12 నుండి అమలు పర్చేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో "బడిబాట" కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచాలని అధికారులను ఆదేశించారు.

ప్రతి నియోజక వర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ప్రభుత్వం ప్రారంభిస్తోందని తెలిపారు.



జూన్ 2 తర్వాత ప్రభుత్వం మరిన్ని కొత్త పథకాలను తీసుకురానుందని తెలిపారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ళు, కొత్త పెన్షన్లు, ఇందిరమ్మ ఇన్సూరెన్స్ పథకాలు త్వరలో అమల్లోకి వస్తాయని వెల్లడించారు.

సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. వివిధ శాఖలు అమలు చేస్తున్న పథకాల వివరాలను ప్రజలకు చేరవేయాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లాస్థాయి సమావేశం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.

గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశాలు నిర్వహించడం ద్వారా ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన పెరుగుతుందని తెలిపారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. అలాగే యువత, విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా ప్రజలందరూ సహకరించాలని కోరారు. మేయర్ గుమ్మాల మమత మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ చారిత్రాత్మక కార్యక్రమమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే అవకాశం కలిగిందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల వివరాలను సమావేశంలో వివరించారు.

ఈ సమావేశంలో మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బి. అనిత మధుసూదన్ రెడ్డి, భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ బాల్‌కోటి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డీఆర్వో రామ్‌రెడ్డి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. స్టాళ్ల ప్రదర్శనలి

సమావేశానికి ముందు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తో కలిసి కలెక్టరేట్ ప్రాంగణంలో వైద్య ఆరోగ్యం, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయం, ఉద్యానవన శాఖల ద్వారా ఏర్పాటుచేసిన ప్రత్యేక స్టాళ్లను సందర్శించి ప్రారంభించారు. ఈ స్టాళ్ల ద్వారా ఆయా శాఖలు అమలుపరుస్తున్న వివిధ పథకాలు గురించి, ప్రభుత్వం అందిస్తున్న సేవలు, సబ్సిడీ పరికరాల గురించి ప్రదర్శించారు. అలాగే గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి స్టాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులుతయారు చేసిన వస్తువులను ప్రదర్శించారు.








# శివనామస్మరణ మార్మోగిన త్రివేణి సంగమం

**జయశంకర్ భూపాలపల్లి,అక్షిత బ్యూరో:**
భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతీ నది అంత్యపుష్కరాలు శుక్రవారం రెండో రోజు మరింత భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగాయి. తెల్లవారుజాము నుంచే వేలాదిగా భక్తులు కాళేశ్వర క్షేత్రానికి తరలివచ్చి పవిత్ర త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఆచరించారు. గోదావరి, ప్రాణహిత, అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతీ నదుల సంగమ ప్రాంతం భక్తులతోకి క్కిరిసిపోయాయి . "హర హర మహాదేవ", "శంభో శంకర" అనే నినాదాలతో త్రివేణి సంగమం, ఆలయ ప్రాంగణం మారుమోగాయి. భక్తుల భజనలు, శివనామస్మరణతో కాళేశ్వరం క్షేత్రం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి, అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.







**ఇతర రాష్ట్రాల నుంచి కూడా..**

పుష్కరాల రెండో రోజు కావడంతో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి కూడా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పుష్కర స్నానాలు ఆచరించారు. పలువురు భక్తులు పితృదేవతలకు తర్పణాలు సమర్పించి పుణ్యఫలాలు పొందారు. ఇక ఆలయ పరిసరాల్లో ప్రత్యేక పూజలు,




రుద్రాభిషేకాలు, హోమాలు వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఆలయ ప్రాంగణం భక్తిరసంతో నిండిపోయింది.

పుష్కర ఘాట్ల వద్ద భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసులు, అధికారులు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టి భక్తులను క్రమబద్ధంగా దర్శనాలకు పంపించారు. గురువారం రాత్రి వేళ త్రివేణి సంగమం వద్ద హారతులు, దీపాలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# నాలా పేరుతో భారీ గుంతలు కాలనీకీ భవిష్యత్‌లో ప్రమాదకరం..

**- బిజెపి నిరసన కార్యక్రమం..**

**మియాపూర్ అక్షిత ప్రతినిధి:**
మియాపూర్ డివిజన్ పరిధిలోని వీడియో కాలనీలో ప్రజలకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, స్థానికుల అభిప్రాయా



లను పూర్తిగా పక్కనపెట్టి నాలా పనుల పేరుతో భారీ గుంతలు తవ్వడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండించింది. కమిషన్ల కోసం చేపడుతున్న ఈ పనుల వల్ల కాలనీ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.భారతీయ జనతా పార్టీ నాయకత్వం రవికుమార్ యాదవ్ ఆదేశాల మేరకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు స్థానిక కాలనీ వాసులతో కలిసి వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో, బీజేపీ సీనియర్ నాయకులు సమ్మెట ప్రసాద్ తో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు.

నాలా పనుల వల్ల కాలనీ ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని, ప్రజలకు ఇబ్బందులు భవిష్యత్‌లో ప్రమాదాలు మాత్రమే ఎదురవుతాయని నాయకులు అధికారులను నిలదీశారు. ప్రజల అభిప్రాయాలను తీసుకోకుండా, సరైన భద్రతా చర్యలు పాటించకుండా పనులు చేపట్టడం పూర్తిగా నిర్లక్ష్యపూరిత చర్య అని మండిపడ్డారు.

ఈ సమస్యను త్వరలోనే భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు రవికుమార్ యాదవ్ తెలిపారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించిన తర్వాతే పనులపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.అధికారులతో జరిగిన చర్చల అనంతరం నాలా పనులను తాత్కాలికంగా నిలిపి వేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అసంపూర్తిగా ఉన్న 5 ఇండ్ల నిర్మాణానికి ఉప్పల వెంకటేష్ సిమెంట్ అందచేత

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి నియోజకవర్గం,కల్వకుర్తి మండలంలోని తోటపల్లి గ్రామంలో అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న సహకారంతో ఐదు ఇండ్లు 100 బ్యాగులు ఒక్కరికి 20 చొప్పున బుడ్మ వెంకటమ్మ బుడ్న లక్ష్మీదేవి, బెక్కరి నరసింహ, పేట బాలయ్య సల్వరి,బసవయ్య, లకు సిమెంటును అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జోగు రమణమ్మ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి,వార్డు సభ్యులు పరశు రాములు, కళమ్మ,అంజనమ్మ, బంగారయ్య, చంద్రయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దళితుల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

వనపర్తి అక్షిత ప్రతినిధి: దళితుల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో భాగ్యరెడ్డి వర్మ జయంతిని పురస్కరించుకొని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి అనగారిన వర్గాల శ్రేయస్సుకోసం భాగ్య రెడ్డి వర్మ కృషి చేశారన్నారు. బాల్య వివాహాలు, అంటరానితనం, దేవదాసి, జోగిని వ్యవస్థలను రూపు మాపేందుకు పోరాటం చేశారని కొనియాడారు. దళిత ఉద్యమ పితా మహుడిగా, సంఘ సంస్కర్తగా భాగ్యరెడ్డి ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచారని, సమాజంలో దళితుల చైతన్యం కోసం అహర్నిశలు శ్రమించారన్నారు. మహనుభావుల జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని, మహనీయుల చరిత్ర, త్యాగాలను బావి తరాలకు అందించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని, దేశ భవిష్యత్తు, ప్రజల సంక్షేమం కోసం మహనీయులు ఆచరించిన మార్గాలను బావితరాలకు అందిస్తూ ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల ఖీమ్య నాయక్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రాంజీ రావు, మహనీయుల ఉత్సవ కమిటీ ఛైర్మెన్ గంధం నాగరాజు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ ఉర్దూ జూనియర్ కళాశాలలో రెగ్యులర్ లెక్చరర్ల నియామకం చేయాలి

### - బీఆర్ఎస్వీ డిమాండ్....

ఆర్మూర్, అక్షిత ప్రతినిధి: ఆర్మూర్ ప్రభుత్వ ఉర్దూ మీడియం జూనియర్ కళాశాలలో వెంటనే రెగ్యులర్ ప్రభుత్వ లెక్చరర్లను నియమించాలని బీఆర్ఎస్వీ నాయకులు షాహిద్ అలీ, మీరా శ్రావణ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నిజామాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (ఐ×జూ)కి వినతిపత్రం అందజేశారు.



గత అనేక సంవత్సరాలుగా ఈ కళాశాల వేలాది మంది విద్యార్థులకు విద్య అందిస్తూ సుమారు 4 వేల మంది ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులను తయారు చేసిందని తెలిపారు. ప్రస్తుతం రెగ్యులర్ లెక్చరర్లు లేకపోవడంతో మార్కజ్ కమిటీ ఆధ్వర్యంలో స్వీయ చెల్లింపు విధానంలో లెక్చరర్లను నియమించి కళాశాలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.

ఈ పరిస్థితుల వల్ల విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయని, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కజ్ కమిటీ గత కొన్ని సంవత్సరాలుగా లెక్చరర్ల జీతభత్యాల భారం భరిస్తూ కళాశాల నిర్వహణకు సహకరిస్తోందని, అయితే ఈ విధానాన్ని కొనసాగించడం కష్టసాధ్యమవుతోందన్నారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి ఖాళీ పోస్టులను భర్తీ చేసి రెగ్యులర్ ప్రభుత్వ లెక్చరర్లను నియమించాలని కోరారు. లేదంటే భవిష్యత్తులో అడ్మిషన్లు తగ్గిపోయే ప్రమాదం ఉందని, ఉర్దూ మీడియం మైనారిటీ విద్య తీవ్రంగా ప్రభావితమవుతుందని హెచ్చరించారు.

ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రిని కలిసి సమస్యను వివరిస్తామని షాహిద్ అలీ, మీరా శ్రావణ్ తెలిపారు.





## రైతులు అధైర్య పడవద్దు.. పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తాం

### గొల్లపల్లి మండలం తిరుమలాపూర్ గ్రామంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్, బోరు బావిని ప్రారంభించిన మంత్రి అడ్లూరి..

జగిత్యాల అక్షితబ్యూరో: వరి మొక్కజొన్న పండించిన రైతులు ఆందోళన చెందవద్దని జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం మొక్కజొన్నను పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం తిరుమలపూర్ గ్రామం లోని ధాన్యము కొనుగోలు కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన ట్రాన్స్ ఫార్మర్, బోరు బావిని మంత్రి అడ్లూరి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లా లో ఈ రబీ సీజన్ లో పెద్ద మొత్తంలో వరి, మొక్కజొన్న దిగుబడులు వచ్చాయని అన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లాలో పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి ఈ సందర్భంగా రైతులకు హామీ ఇచ్చారు.

జిల్లాలో ఇప్పటికే 2.61లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, అయిన మిగిలిన ధాన్యం కొనుగోలు చేయడానికి నిత్యం అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ ఎక్కడ ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వంలో పని చేస్తున్న తాము సమస్యలను చూసి పారిపోయే పరిస్థితి లేదని సమస్య పరిష్కారం అయ్యే వరకు ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు.

తిరుమలాపూర్ గ్రామ రైతులు ఐక్యతతో సొసైటీని ఏర్పాటు చేసుకోవడమే కాకుండా ధాన్యము కొనుగోలుకు రైతులు సమిష్టిగా నిధులు సేకరించి స్థలం కొనుగోలు చేసినందుకు మంత్రి అభిన ందించారు. తిరుమలాపూర్ గ్రామంలో సమస్యల పరిష్కారానికి తన వంతుగా సహకరిస్తానని రాజకీయాలకు అతీతంగా గ్రామస్తులు సహకరించాలని మంత్రి కోరారు.

## ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే జిల్లా అభివృద్ధి

### -జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### -ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పథకాలు విజయవంతంగా అమలు

### -ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లా ముందంజ

### -99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




ఖమ్మం/అక్షిత బ్యూరో: ప్రజాప్రతినిధులు అధికారుల సమన్వయం తోనే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం స్థానిక భక్త రామదాసు కళా క్షేత్రంలో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు లక్ష్యాలను ప్రజలకు వివరించేందుకు 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభ సమయంలో లబ్ధిదారులు ఇంటి నిర్మాణంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం ఇందిరా మహిళా శక్తి క్రింద బ్యాంకు రుణాలు కల్పన వంటి చర్యలతో పనులు వేగవంతమయ్యాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలోనే అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఖమ్మం జిల్లాలో పూర్తయ్యాయని వెల్లడించారు. ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాలో యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు అధికారులు సమిష్టిగా పనిచేస్తే జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఇటీవల ఎన్నికైన సర్పంచులు మున్సిపల్ వార్డు సభ్యులు ప్రజలకు మరింత చేరువై సేవలు అందించాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రతి ప్రజాప్రతినిధి వేసవి కాలంలో ఎక్కువ సంఖ్యలో చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విస్తృత స్థాయిలో మొక్కలు నాటాలని, పారిశు ధ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య చర్యలతో సీజనల్ వ్యాధులను తగ్గించవచ్చని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్ వరకు విస్తరించనున్నట్లు పాఠశాల విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించ నున్నట్లు చెప్పారు. వికలాంగ విద్యార్థులకు బ్యాటరీ ఆధారిత వాహనాల పంపిణీ కార్యక్రమాన్ని కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

అంతకు ముందుకు ఖమ్మం జిల్లా స్థాయి శాఖల అధికారులు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజలు లబ్ధిపొందుతున్న వివరాలను వెల్లడించారు. రాబోయే ప్రభుత్వ పథకాలను ప్రజలకు కలెక్టర్ సంపూర్ణంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ చైర్‌పర్సన్‌లు గ్రామ సర్పంచ్ లు జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# అర్ధరాత్రి వేళ నిఘా మరింత పటిష్టం

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**

**జిల్లాలో ఆకస్మికంగా పెట్రోలింగ్ వ్యవస్థను తనిఖీ చేసిన ఎస్పీ**

**జగిత్యాల, అక్షితబ్యూరో:** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు రాత్రి వేళ నిఘాను మరింత బలోపేతం చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, చట్ట వ్యతిరేక చర్యలు, దొంగతనాలు తదితర ఘటనలను అరికట్టేందుకు బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహించడంతో పాటు నైట్ బీట్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నిన్న అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో జిల్లా ఎస్పీ జగిత్యాల, కోరుట్ల, మెడిపల్లి ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి పెట్రోలింగ్ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... రాత్రి సమయంలో సమర్థవంతమైన పెట్రోలింగ్ నిర్వహించడం ద్వారా ప్రజల్లో భద్రతా భావం పెంపొందించడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమన్నారు. సమయానుకూలంగా స్పందిస్తూ నేరాలకు ముందుగానే అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. ముఖ్యంగా దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు, చట్ట వ్యతిరేక చర్యలను నియంత్రించేందుకు రాత్రి నిఘాను మరింత పటిష్టం చేశామని పేర్కొన్నారు. జిల్లాలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

**నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల, అక్షితం:** భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో శుక్రవారం వేడుకలు నిర్వహించారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారం చేయాలి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో**

**కలెక్టరేట్‌లో ఏఓ కు వినతి పత్రం అందజేత**



**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓ కు జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న ధాన్యం కొనుగోలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎంతో కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తున్నప్పటికీ, అక్కడ నెలకొన్న అవ్యవస్థ, సరైన మౌలిక వసతుల లేమి, కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని పలు కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగుల కొరత, కాంటాల కొరత, హమాలీల సమస్య, రవాణా సౌకర్యాల లోపం, ధాన్యం నిల్వ చేసే స్థలాల లేమి కారణంగా రైతులు రోజుల తరబడి కేంద్రాల వద్దే నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.

కొన్ని చోట్ల 'తరుగు', 'తేమ' పేరుతో రైతుల ధాన్యానికి అన్యాయంగా కోతలు విధిస్తున్నారని, మధ్యవర్తుల జోక్యం పెరిగి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. రైతులు పండించిన పంటకు సరైన ధర, సమయానికి చెల్లింపులు అందేలా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో వెంటనే మౌలిక వసతులు కల్పించాలని

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని గన్నీ బ్యాగులు, హమాలీలు, రవాణా సదుపాయాలను తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని 'తరుగు', 'తేమ' పేరుతో జరుగుతున్న అక్రమ కోతలను నిలిపివేయాలని కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని అకాల వర్షాల నుంచి ధాన్యాన్ని రక్షించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని, లేనిపక్షంలో రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ మరింత తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేపట్టేందుకు వెనుకాడదని జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు జిల్లా కార్యదర్శులు కర్నే హరీష రేవంత్, గొప్పడి సురేందర్రావు, నంద్యాడపు వెంకటేష్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొడిపల్లి గోపాల్ రెడ్డి జిల్లా కోశాధికారి ఆసాని రామలింగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బర్కం నవీన్ యాదవ్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, బిజెపి సీనియర్ నాయకులు అన్నాడి జలపతి రెడ్డి, రాజిరెడ్డి గజబింకర్ చందు తదితరులు పాల్గొన్నారు.

# పద్మనగర్‌లో నిర్మించిన ఇండ్లను పేదలకు ఇవ్వాలి

**సిపిఎం నగర కార్యదర్శి గుడి కందుల సత్యం**



**కరీంనగర్, అక్షిత బ్యూరో:** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చింతకుంట శివారు పద్మ నగర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంచాలని, లేదంటే సిపిఎం ఆధ్వర్యంలో ఆక్రమించి పేదలకు పంచుతామని సిపిఎం నగర కార్యదర్శి గుడి కందుల సత్యం ఒక ప్రకటనలో తెలిపారు.

పద్మనగర్ లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు దాటిన ఇంకా పేదలకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపుగా 90 శాతం పూర్తి అయిన ఇండ్లు నిరుపయోగంగా ఉన్నాయని, నిర్మించి సంవత్సరాల కాలంగా వృథాగా వదిలి పెట్టడం మూలంగా కొన్ని బిల్డింగులు బూత్ బంగ్లాను తలపిస్తూ, శిథిలావస్థకు చేరుకుంటున్నాయని, మందు బాబులకు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారాయని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని లేదంటే పేదలను సమీకరించి సిపిఎం ఆధ్వర్యంలో తాళాలు పగలగొట్టి పేదలకు పంచుతామని అన్నారు.

# వడదెబ్బతో వలస కార్మికుడు మృతి



**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** అచ్చంపేట నియోజకవర్గంలోని బల్మూరు మండలం చెన్నారం గ్రామానికి చెందిన జోగు నిరంజన్(49) వలస కరీంనగర్ వెళ్లి భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఎండలు విపరీతంగా ఉండడంతో వడదెబ్బకు గురై గురువారం రాత్రి మృతి చెందారు. వారికి ప్రభుత్వ ప్రకారంగా ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. మృతునికి భార్య భారతమ్మ. ఇద్దరూ కుమారులు గోపి సాగర్, హరినాథ్ సాగర్, కలరు. శుక్రవారం వారి స్వగ్రామం లో అంత్యక్రియలు నిర్వహించారు.

## మృతుల కుటుంబాలకు

# ఆర్థికసాయం అందజేత

**వలిగొండ/ అక్షిత న్యూస్:** వలిగొండ మండలంలోని సంగెం గ్రామానికి చెందిన గంగాపురం అంజయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందగా అదే గ్రామానికి చెందిన సురకంటి మురళీధర్ రెడ్డి శుక్రవారం మృతుని పార్థీవ దేహం



పై పూలమాలలు వేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన పాలెం రాములమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె దశదినకర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తాడూరి లలిత లింగస్వామి, సురకంటి చంద్రారెడ్డి, జక్కుల వెంకటేశం, వరికుప్పల మల్లేశం, ఉండాడి వెంకటేశం, కాసుల శ్రీకాంత్, జక్కుల బిక్షపతి, చిలకల మహేష్, బాతరాజు శంకర్ తదితరులు పాల్గొన్నారు.